http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 31 ఆగస్టు 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# ఎజెండా కూడా చెప్పడం లేదు

- ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు.
- వరదల మీద మాట్లాడుదాం అంటే.. బురద రాజకీయాలు మాట్లాడుకుందాం అంటున్నారు
- వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం
- రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుంది
- గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు.
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు


# రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేత



- సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు..
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం
- రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పెట్టి ఆమోదిస్తాం
- గోశాలల పాలసీ విధి విధానాలపై చర్చించాం
- ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ
- అసెంబ్లీ బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం

హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోశాల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్న పొంగులేటి.. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేసినట్లు చెప్పారు. రిజర్వేషన్ల బిల్లులను గతంలో ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్‌కు పంపామని.. ఆదివారం అసెంబ్లీలో బిల్లులు పెట్టి ఆమోదిస్తామని - మిగతా3లో



## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు

- ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి
- "ప్రపంచం వేగంగా మారుతోంది
- అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి
- మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉంది
- మోదీ చైనా పర్యటన వేళ రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు



## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు

- అమెరికా యూదు కమిటీ
- రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు
- భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని
- రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోంది



## జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

- రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏఖజ 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి
- ఈ పర్యటన భారత్-జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం
- ఇండియా-జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్స్ట్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై
# అసెంబ్లీలో చర్చ



- కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్ మధ్యలోనే వాకౌట్
- ఎరువుల కొరత , వరదలపై చర్చించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టుబట్టింది

హైదరాబాద్

కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై రేపు తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగనుంది. సీఎం రేవంత్ రెడ్డి రేపు ఉ.9 గంటలకు శాసన సభలో రిపోర్ట్ ప్రవేశపెట్టబోతున్నారు. అనంతరం ఉ.9:30 గంటలకు కేరళ వెళ్లి, సా.3:40 కి తిరిగి అసెంబ్లీకి సీఎం రేవంత్ చేరుకుంటారు. ఇలా ఉండగా, రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీఏసీ సమావేశం నిర్వహించారు. స్పీకర్ కార్యాలయంలో మొదలైన బీఏసీ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరుకాగా, బీఆర్ఎస్ నుండి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. బీజేపీ నుండి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీఏసీ సమావేశానికి హాజరయ్యారు. అయితే, బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్ మధ్యలోనే వాకౌట్ చేసింది. ఎరువుల కొరత , వరదలపై చర్చించాలని బీఆర్ఎస్ పార్టీ - మిగతా3లో



## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు

- పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు
- చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలి
- అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుంది
- అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలి

## సురవరం సిద్ధాంతాలు ప్రజలకు
# అర్థమయ్యేలా చేస్తాం

- సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారు.
- తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడు
- రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు.
- జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యంగెస్ట్ ఎంపీ. సురవరం సుధాకర్‌రెడ్డి గుర్తింపు, ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయ్యారు. "మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి - మిగతా3లో

## మీ కపట నాటకాలు ఆపండి..



- మంత్రి తుమ్మల ధ్వజం
- యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా?
- రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ?



## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది

ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే.

రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్‌మూన్..!
# ఈసారి భారత్‌లో కనిపిస్తుందా?



ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపురంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌'గా పిలుస్తారు. భారతదేశం సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనుంది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఏ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్రగ్రహణం మార్చి 14న ఏర్పడగా.. అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలాచోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిషపండితులు పేర్కొంటున్నారు. గ్రహణం నేపథ్యంలో ఆలయాలు మూతపడనున్నాయి. సెప్టెంబర్ 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి రాత్రి 8:58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9:57 గంటలకు మొదలవుతుంది. ఇక సంపూర్ణ గ్రహణం రాత్రి 11:30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ సూరగ్రహణం రాత్రి 12:52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1:56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2:55గంటలకు ముగుస్తాయి. మొత్తం గ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణ గ్రహణం 82 నిమిషాలు ఉంటుంది. సంపూర్ణ చంద్రగ్రహణం సమయంలో చంద్రుడు ఎరువు వర్ణంలోకి మారిపోనున్నాడు. భూమి నీడ (ఉంబ్రా)లో పూర్తిగా చంద్రుడు ఉంటాడు. ఈ సమయంలో భూమి వాతావరణం సూర్యకాంతిని వడపోస్తుంది. ఎరుపు రంగు కాంతి మాత్రమే చంద్రుడిపై పడుతుంది. దాంతో చంద్రుడు ఎరుపుగా కనిపిస్తాడు. దీన్నే బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. ఈసారి చంద్రుడి గ్రహణ తీవ్రత 1.362గా ఉండడంతో చంద్రుడు మరింత లోతుగా భూమి నీడలోకి వెళ్లి, మామూలు కన్నా బాగా ఎరుపు రంగులో మెరుస్తాడని నిపుణులు చెబుతున్నారు. ఈ సారి ఈ గ్రహణం భారతదేశవ్యాప్తంగా కనిపిస్తుంది. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో సంపూర్ణంగా చూడవచ్చు. బ్యాంకాక్, బీజింగ్, హాంగ్‌కాంగ్, సిడ్నీ వంటి నగరాల్లోనూ మొత్తం గ్రహణ దశలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో చంద్రుడు నెమ్మదిగా ఎరుపు రంగులోకి మారతాడు. ఈ చంద్రగ్రహణాన్ని చూడవచ్చని నిపుణులు తెలిపారు. నేరుగా కళ్లతో నేరుగా చూసినా ఎలాంటి సమస్య ఉండదని.. ఇందులో అతినీల లోహిత కిరణాలు ఉండవు, కావున స్పెషల్ గ్లాసులు అవసరం లేదని చెబుతున్నారు. గ్రహణం నేపథ్యంలో భారత్‌లోని ఆలయాలు మూసివేయనున్నారు. సూతకాలం కారణంగా పూజలు, శుభకార్యలు జరుగవు. పండితుల అభిప్రాయం ప్రకారం ఇది 'రాహుగ్రస్త చంద్రగ్రహణం' కావడంతో రాహు–కేతు శాంతి పూజలు, హనుమంతుడికి ప్రత్యేక పూజలు, విష్ణు సహస్రనామం, దుర్గ చాలీసా వంటి మంత్రపఠనాలు శుభప్రదమని పండితులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో ఆహారం, పానీయాలు తీసుకోకూడదని.. గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. గ్రహణం పూర్తయిన తర్వాత స్నానం చేసి శుద్ధి జరుపుకోవడం, దానాలు చేయడం శుభప్రదంగా తెలిపారు.

# జపాన్‌తో భారత్ భారీ ఒప్పందాలు

**న్యూఢిల్లీ :** ఆర్థిక సహకారాన్ని పెంచే దృక్పథంతో ప్రధాని నరేంద్ర మోదీ జపాన్‌లో పర్యటించారు. ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో జపాన్ ప్రధాని మోదీతో పాటే ఉండటం విశేషం. జపాన్‌కు వెళ్లిన ప్రధాన మంత్రి మోదీకి జపాన్ ప్రధాన మంత్రి ఇషిబా స్వాగతం పలికారు. తరువాత ప్రతినిధి బృందం స్థాయి చర్చలు, విందులో పాల్గొన్నారు. మరుసటి రోజు నాయకులు టోక్యో నుండి సెండాయ్‌కు షింకన్‌సెన్ బుల్లెట్ రైలులో కలిసి ప్రయాణించి, కలిసి భోజనం చేశారు. టోక్యో ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. జపాన్ ప్రధాని 2 రోజుల పాటు ప్రధాని మోడీతోనే ఉన్నారు. మరి ఈ పర్యటనలో భాగంగా జరిగిన కీలక ఒప్పందాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. రాబోయే పదేళ్లలో భారత్‌లోకి ఏఖజ 10 ట్రిలియన్ల ప్రైవేట్ పెట్టుబడులకు జపాన్ కట్టుబడి ఉండటం అత్యంత ముఖ్యమైన ప్రకటనలలో ఒకటి. ఈ పర్యటన భారత్–జపాన్ సంబంధాల తదుపరి దశాబ్దాన్ని రూపొందించే మైలురాయి ఫలితాలకు మార్గం సుగమం చేసింది. దీని ప్రధాన లక్ష్యం ఇండియా–జపాన్ జాయింట్ విజన్ ఫర్ ది నెక్ట్స్ డికేడ్. ఇది ఆర్థిక వృద్ధి, భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ఆరోగ్యం, స్థిరత్వం, చలనశీలత, ప్రజల మధ్య మార్పిడి వంటి కీలక రంగాలను కవర్ చేసే రోడ్ మ్యాప్‌గా చెప్పవచ్చు. రక్షణ, మానవ వనరుల మార్పిడి నుండి డిజిటల్ ఆవిష్కరణ, కీలకమైన ఖనిజాలు, స్వచ్ఛమైన శక్తి, అంతరిక్ష అన్వేషణ, సాంస్కృతిక సహకారం వరకు విస్తృత శ్రేణి అవగాహన ఒప్పందాలపై సంతకం ఇరు దేశాల ప్రధానులు చేశారు. ఈ పర్యటనలో ఆసక్తికరమైన అంశం భారత్–జపాన్ సంబంధాల బలోపేతంగా చెప్పుకోవచ్చు. ప్రధాని మోదీ, ఇద్దరు మాజీ జపాన్ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాను కలిశారు. అలాగే ఎంపీల బృందంతో పాటు స్పీకర్‌ను కూడా కలిశారు. భారత ముఖ్యమంత్రులకు సమానమైన 16 ప్రిఫెక్చర్ల గవర్నర్లు ప్రధాని మోదీతో సంభాషించడానికి టోక్యోను సందర్శించారు.



**ఖనిజాలతో ఎంతో మేలు**


జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్–జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశం–జపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశం–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, ఎఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం–పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఓఇఎ)తో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం (ఓసీఅ) కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లోఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్




ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారు. ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే. 1993 నుంచి 1998 వరకూ అజ్మీర్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛనుకు అర్హులు. ఈ రూల్స్ ప్రకారం.. ఆయన 2019 జులై వరకూ మాజీ శానసభ్యుడిగా ధన్‌ఖడ్ పెన్షన్ పొందారు. అయితే, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులవడంతో పెన్షన్ ఆగిపోయింది. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా తన పదవీకాలం ముగియడంతో మాజీ ఎమ్మెల్యేగా తన పెన్షన్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ధన్‌ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీ సచివాలయానికి కొత్తగా దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని తాజాగా వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరాఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. కాగా, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది. అంతేకాదు వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు కూడా ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ ఎమ్మెల్యేకి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. 80 ఏళ్లు దాటితే అది 30 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ధన్‌ఖడ్ వయసు 74 ఏళ్లు కావడంతో ఆయనకు మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కింద రూ.42 వేల వరకు వస్తుంది.

## చైనా చేరుకున్న ప్రధాని మోదీ.. ఏడేళ్ల తర్వాత తొలిసారి




ఇంటర్నెట్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు లో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌కు చేరుకున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. చైనాలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. జపాన్‌లో రెండు రోజుల పర్యటన అనంతరం ప్రధాని మోదీ చైనాకు చేరుకున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా నిర్వహించనున్న ఎస్‌సీవో సదస్సులో పాల్గొననున్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా ఆయా దేశాధినేతలతో సమావేశం కానున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకువచ్చేందుకు భారత్– చైనా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అంతకుముందు ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయం తెలిసిందే. భారత ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తన జపాన్ పర్యటన కొనసాగిందని ప్రధాని మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ పర్యటన సందర్భంగా భారత్– జపాన్‌ల మధ్య దాదాపు 13 ఒప్పందాలు ఖరారయినట్లు తెలుస్తోంది. భారత్‌లో వచ్చే దశాబ్దకాలంలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ సుముఖత వ్యక్తంచేసింది. సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, టెలికాం సహా కీలకమైన ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు వంటి వ్యూహాత్మక రంగాల్లో సహకారం పెంచుకునేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి.

## శాశ్వత మిత్రులు.. శత్రువులు ఉండరు



**ఇంటర్నెట్‌డెస్క్:** దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి–ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోంది. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదు" అని మంత్రి పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణంలోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు



**న్యూయార్క్:** రష్యా నుంచి భారత్ ఇంధనం కొనుగోలు చేయడం వల్లే.. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం చేయగలుగుతోందని ఇటీవల అమెరికా ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవర్రో పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే శ్వేతసౌధం సలహాదారుడు చేసిన వ్యాఖ్యలను అమెరికా అమెరికా యూదు కమ్యూనిటీ ఖండించింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇండియా కారణం కాదు అని, భారత్, అమెరికా మధ్య బంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని యూద వర్గం పేర్కొన్నది. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల పుతిన్‌కు ఇండియా నిధులు ఇచ్చినట్లు అవుతోందని, దాని వల్లే ఆ దేశం ఉక్రెయిన్‌తో పోరాడుతున్నట్లు శ్వేతసౌధ వాణిజ్య సలహాదారు పీటర్ నవరో ఆరోపించారు. దీంతో అమెరికా, భారత్ మధ్య అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో జువిష్ అడ్వకసీ గ్రూపు స్పందిస్తూ.. భారత్‌పై అమెరికా అధికారులు చేస్తున్న వ్యాఖ్యలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నట్లు పేర్కొన్నది. భారత్ ప్రతిష్టను దిగజార్చే రీతిలో ఆ వ్యాఖ్యలు ఉన్నట్లు యూదు గ్రూపు ఆరోపించింది. పుతిన్ యుద్ధ నేరాలకు భారత్‌ది బాధ్యత కాదు అని, అమెరికాతో భారత్‌కు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నదని ఆ గ్రూపు తెలిపింది. విలువైన ఆ బంధాన్ని మళ్లీ గాడిలో పెట్టాలని యూదు గ్రూపు పేర్కొన్నది.

## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం.. ప్రభుత్వానికి కాదు



**ఇంటర్నెట్ డెస్క్:** పార్లమెంటులో తరచూ అంతరాయం కలిగించడం వల్ల సభ్యులకే నష్టం వాటిల్లుతుందని, ప్రభుత్వానికి కాదని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలన్నారు. గొడవలు, అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుందన్నారు. అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలని యువ ఎంపీలకు కేంద్ర మంత్రి సూచించారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ వ్యవస్థ" అన్న అంశంపై కర్ణాటక హైకోర్టు న్యాయవాదులు ఏర్పాటు చేసిన సభలో రిజిజు మాట్లాడుతూ.. "సభలో గందరగోళం సృష్టించడం తప్పితే చర్చల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపని నేతపై ఒత్తిడి తేవాలి. సభలో అంతరాయం కలిగిస్తే సభ్యులకే నష్టం. ప్రభుత్వానికి కాదు. అవసరమైనప్పుడు ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెడుతుంది. చివరకు సభ్యులే నష్టపోతారు. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాలను ప్రస్తావించిన రిజిజు.. చర్చల్లో పాల్గొనాలని విపక్ష పార్టీలకు అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. సభా కార్యకలాపాలకు సంబంధించి ప్రతిరోజు ఉదయమే జాబితా సిద్ధమవుతుందని, ఏయే అంశాలు చర్చించాలి, ఎంత సమయం అనే విషయాన్ని ముందస్తుగా నిర్ణయిస్తారన్నారు. కానీ, నేతల సూచనల మేరకు ఆయా విపక్ష పార్టీ సభ్యులు సభలో నడుచుకుంటారని, తద్వారా అంతరాయం కలిగిస్తారని అన్నారు. ఈ విషయంపై యువ ఎంపీలు ఆలోచన చేయాలని, చర్చల్లో పాల్గొనాలని సూచించారు.

# ఎజెండా కూడా చెప్పడం లేదు

**హైదరాబాద్ :** వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. బీఏసీ సమావేశం నుంచి వాకౌట్ చేసిన హరీశ్‌రావు.. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటి పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటుంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు,



ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వరదల మీద మాట్లాడుదాం అంటే అది ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందాం అంటున్నారు. ఎరువులు, రైతుల మీద మాట్లాడుకుందాం అంటే తొందర ఏముంది.. మెల్లగా మాట్లాడుదాం అంటున్నారు. ప్రభుత్వం ముందుకు రాకపోవడం వల్ల బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైంది ఏముంటుంది..? వరద బాధితులు కాక ప్రధాన ఎంజెండా ఏముంటుంది..? ఎరువుల కొరత, వదరలపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రానందుకు వాకౌట్ చేశాం. కనీసం 15 రోజులు సభ నిర్వహించాలి. రేపటి ఎజెండా కూడా చెప్పడం లేదు.. రాత్రి 10కి చెప్తారట. మరి ఎప్పుడు ప్రిపేర్ కావాలి. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్

**హైదరాబాద్ :** తెలంగాణలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు హెచ్చరించారు. ఐదు నెలలుగా కమీషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.తెలంగాణలోని రేషన్ డీలర్లు .. ప్రజలు, ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అసలేం జరిగింది.. ఎందుకు రేషన్ డీలర్లు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే.. పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేసేది లేదని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ కమిషన్ బకాయిల విడుదల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతుందని.. ఈ సమస్య పరిష్కారం కోసమే తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేయబోతున్నట్లు ప్రకటించారు.రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. గురువారం నాడు రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. ఈక్రమంలోనే సెప్టెంబర్ 1న రేషన్ దుకాణాల బంద్ గురించి వారు ప్రకటన చేశారు. అలానే వారి ఆందోళనకు



సంబంధించిన కార్యాచరణను కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. సెప్టెంబర్ 4వ తేదీన రేషన్ డీలర్లంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలానే రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. ఇప్పటికే తాము అన్ని జిల్లాల కలెక్టర్లకు, సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి.. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమిషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమిషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమిషన్ కూడా చెల్లించలేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5 నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

# కబ్జాకు గురవుతున్న కార్పొరేషన్ భూములు

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పార్కు స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే తాటికాయ అంత అక్షరాలతో గతంలో బోర్డులు పాతిన చోటనే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఆ స్థలాల్లో నిర్మాణాలకు యథేచ్ఛగా అధికారులు అనుమతులు జారీచేయడం కోసమెరుపు. ఇలా రూ.300 కోట్ల విలువైన భూములు కబ్జాకు గురైనట్లు అంచనా. ఏ పార్టీ అధికారం ఉంటే ఆ జెండా కింద పనిచేస్తున్న తాజా, మాజీ నేతలే అసలు పాత్రధారులు, సూత్రధారులని స్థానికులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని బడంగ పేట్ కార్పొరేషన్ ప్రస్తుతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటి. ఆదాయంలో రాష్ట్రంలోనే రెండో కార్పొరేషన్ గా ప్రస్తుతం పేరుగాంచింది. కార్పొరేషన్ కు ఇరువైపులా ఆదిభట్ల, తుర్కయంజాల్, జల్ పల్లి, తుక్కు గూడ మున్సిపాలిటీ లు, మీర్ పేట్ కార్పొరేషన్ తో పాటు హస్తినాపురం, బీఎన్ రెడ్డి, వనస్థలిపురం, రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డివిజన్లు ఉన్నాయి.గతంలో సరూర్ నగర్ మండలంలో తొమ్మిది పంచాయతీలు నాదర్ గుల్, కుర్మలాగూడ, అల్మాస్‌గూడ, గుర్రంగూడ, మామిడిపల్లి, బాలాపూర్, మల్లాపూర్, వెంకటాపూర్, సుల్తాన్ పూర్, బాలాపూర్ అనుబంధ గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం బాలాపూర్ మండలం పరిధిలో కార్పొరేషన్ ఉంది. సమీపంలోనే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఫ్యూచర్ సిటీ,జిల్లా కలెక్టర్ కార్యాలయం, టాటా ఎయిర్ స్పేస్, టీసీఎస్ లాంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కంపెనీలు, పలు విద్యాసంస్థలు, వృత్తి విద్యాకేంద్రాలు, ప్రముఖ కార్పొరేట్ దవాఖానాలు, అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉన్నాయి.దీంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. 2013లో అన్ని పంచాయతీలను కలిపి ప్రభుత్వం బడంగ్పేట్ నగర పంచాయతీని ఏర్పాటు




చేసింది. అప్పటినుంచి ప్రాంత అభివృద్ధికి బీజం పడిందనే చెప్పవచ్చు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అనంతరం నగరపంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీ,కార్పొరేషన్ గా రూపాంతరం చెందింది. బడంగ్పేట్ కార్పొరేషన్ లో 32 డివిజన్లు ఉండగా 300కు పైగా కాలనీల లో దాదాపుగా 2 లక్షల పైగా జనాభా ఉంది. దీంతో ఈ ప్రాంతమంతా నలువైపులుగా శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోవడం తో ఇక్కడ రియల్ వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా విరజిల్లుతుంది. కార్పొరేషన్ లో గజం స్థలం ప్రాంతం బట్టి రూ.50వేల నుంచి రూ.లక్షకు పైగానే ధర పలుకుతుండటంతో అక్రమార్కుల కన్ను కార్పొరేషన్ లోని ప్రభుత్వ స్థలాల పై పడింది. తాజా మాజీలు, అధికార పలుకుబడి ఉన్న వాళ్లంతా తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి యథేచ్ఛగా పార్కు స్థలాలను చెరబట్టి రియల్ వ్యాపారాలకు తెరలేపుతున్నారు. పదేళ్ల నుంచి కార్పొరేషన్ 70వేల గజాలకు పైగా పార్క్ స్థలాలు అన్యాకాంతమయ్యాయి అంటే అతిశ యోక్తి కాదు. వాటి విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ.300కోట్లకు పైగా ఉండటం గమనార్హం. ఇందులో విచిత్రం ఏమిటంటే కంచె చేను మేస్తే అనే చందంగా అధికారులు అక్రమార్కులకు ఉతమిస్తూ వారి అక్రమాలకు వంత పాడటం విశేషం. ప్రభుత్వ అనుమతితో వెంచర్లు విల్లాలు, గ్రేటర్ కమ్యూనిటీ హాల్లో నిర్మిస్తే నిర్మాణదారులు నిబంధన ప్రకారం ప్రజాప్రయోజనాల కింద 10శాతం భూమిని పంచాయతీ, మున్సిపాలిటీ,కార్పొరేషన్ పేరిటా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అట్టి స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని భవిష్యత్తులో ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పార్కులు, కమ్యూనిటీ కేంద్రాలు,వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తారు. అయితే బడంగ్ పేట కార్పొరేషన్ లో ప్రజా అవసరాలకు వదిలిన ఓపెన్ ల్యాండ్ అంతా భూతద్దం పెట్టి వెతికిన అంగుళం జాగా కూడా కనపడదు.ఆ జాగా అంతా ప్రస్తుతం కాగితాలకు మీదనే ఉంది....క్షేత్రస్థాయిలో చూస్తే అట్టి ఓపెన్ ల్యాండ్ అంతా నిర్మాణాలను వెలిశాయి.ప్రజా అవసరాలకు వదిలిన 10శాతం భూములను రియల్ మాఫియా కబంధహస్తాల్లో చేరాయి. కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో ప్లాట్లు కొని ఇల్లు నిర్మించుకున్న కాలనీవాసులు అన్యకాంతమైన 10శాతం పార్కు స్థలాల కబ్జాలను కాపాడాలని అధికారులకు మొరపెట్టుకుంటే.... కార్పొరేషన్ అధికారులే వారి వైపు జాలిగా చూస్తూ వింత సమాధానాలు చెబుతున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ లో ఆక్రమించుకున్న పార్కు స్థలాల మార్కెట్ విలువ రూ.300 కోట్లపై మాటే ఉంటుందని అధికారుల అంచనా వేస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ

-మొదటిపేజీ తరువాయి

పట్టుబట్టింది. అయితే, ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. దీనికి నిరసనగా బీఏసీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్ చేసింది.

ఇలా ఉండగా, ఇవాళ అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్క మీడియాతో చిట్ చాట్ జరిపారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై చర్చ అంటే బిఆర్ఎస్ కు భయం ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. కోర్ట్ లో ఏం తేలకపోవడంతో యూరియా అంశాన్ని బిఆర్ఎస్ తెరపైకి తెచ్చిందని ఆమె విమర్శించారు. కాళేశ్వరం పై చర్చ జరగకుండా ఉండేందుకు యూరియా పేరు తో బిఆర్ఎస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కాళేశ్వరం రిపోర్ట్ అసెంబ్లీ పెట్టకుండా ఉండేందుకు బిఆర్ఎస్ శతవిధాల ప్రయత్నం చేస్తోందని మంత్రి అన్నారు.

**కాళేశ్వరం కమిషన్ నివేదికపై రేపే అసెంబ్లీలో చర్చ: మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై రేపు నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. "బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలి" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**బీఏసీ నుంచి భారత రాష్ట్రసమితి వాకౌట్**

బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై రేపు చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేత

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. 2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరిగాయని మంత్రి పొంగులేటి అన్నారు. విచారణ చేసి అవసరమైతే పీడీ యాక్ట్ పెడతామన్నారు. సెప్టెంబర్‌లో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందన్నారు. రేపు అసెంబ్లీ బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించామని తెలిపారు.సోమవారం పంట నష్టంపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని.. భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి చెప్పారు.

"రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల భారీగా ఆస్తి నష్టం జరిగింది. దురదృష్టవశాత్తు పలువురు ప్రాణాలను కోల్పోయారు. వర్షాల వల్ల జరిగిన నష్టాల పై సోమవారం రిపోర్ట్ సిద్ధం చేస్తాం. సాయంత్రం సీఎం ఆధ్వర్యంలో సమీక్ష ఉంటుంది. గవర్నర్‌కు పంపిన బిల్లులను కలిపి రేపు అసెంబ్లీలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. నేషనల్ హైడ్రాలజీ టెక్నాలజీకి చెందిన యంత్ర పరికరాలను కొనుగోలుకు కేబినెట్ ఆమోదించింది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 42 శాతం బీసీలకు లోకల్ బాడీలో ఇవ్వాలని క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే బిల్లు, ఆర్డినెన్సు ప్రెసిడెంట్ దగ్గరకు వెళ్ళి నాలుగు నెలలు అవుతుంది. లోకల్ బాడీలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసేందుకు రేపు సభలో బిల్లు సవరణ చేస్తున్నాం. గతంలో 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దు అంటూ సవరణ బిల్లు చేశారు" అని పొన్నం పేర్కొన్నారు.

## సురవరం సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

-మొదటిపేజీ తరువాయి



వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యంగెస్ట్ ఎంపీ. సురవరం సుధాకర్‌రెడ్డి గుర్తింపు, ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారు" అని సీఎం వ్యాఖ్యానించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారుఓ

## మీ కపట నాటకాలు ఆపండి..



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు ఎందుకని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మీకు తెలియదా, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై మీ శాపనార్థాలు ఏంటి? అని నిలదీశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణకు యూరియా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## సంపాదకీయం

# ప్రథమ స్వాతంత్ర్య చారిత్రక నేపథ్యం

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, మే 11న సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించడం, ఈ క్రమంలో తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో జరిగిన యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. "ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది". తిరుగు బాటుకు ముఖ్య కారణ నేపథ్యాన్ని పరిశీలిస్తే...1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫీల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. అయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝూన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరైలో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. "ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది". ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. 1857 మే 10న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగుబాటుగా మారి. తూర్పు భారతదేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో పూర్తయింది. అలా ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.

# హరికథా పితామహుడు




తెలుగువారి కళాసాహిత్య సంగీత చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన అపురూప కళారూపం హరికథ. కేవలం ఒక్క కళా కారుడు సంగీత, సాహిత్య, నృత్య, అభినయ కళాభినివేశంతో మృదంగం, వయోలిన్ వాద్య సహకారంతో శ్రోతలను ఆధ్యాత్మిక, కళాసాగరంలో ఓలలాడించే కళారూప సృష్టి హరికథ. సంగీతం, సాహిత్యం మరియు నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి 'హరికథా పితామహులుగా, కథావాగ్గేయకారులు'గా ప్రఖ్యాతిగాంచారు ఆదిభట్ల నారాయణదాసు. ఆయన ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి నారాయణదాసు హరికథ అనే కళను అత్యున్నత శిఖరాలకు చేర్చారు. మూడింటి కలయికకూ భక్తి అనే భావం ప్రాణంగా హరికథలు రచన చేసి, తెలుగు నాటనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలను పొందిన కళాకారుడాయన. హరికథ' అనే పేరువింటే నారాయణదాసు, నారాయణదాసుగారు పేరువింటే 'హరికథ' తెలుగు రాష్ట్రములలో వెంటనే స్ఫురిస్తాయి. నారాయణదాసుగారు జగత్ప్రసిద్ధులైన హరికథక పితామహులు, కారణ జన్ములు, విద్వత్కవీంద్రులు, భక్తాగ్రణ్యులు. తాము జీవితంలో భక్తినీ, రక్తినీ, ముక్తినీ పుష్కలంగా పొంది తమను దర్శించిన వారికీ, విన్నవారికీ, శుశ్రూష ఒనర్చినవారికీ వాటిని ప్రసాదించిన మహానుభావులు. వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞులు. సంగీత, సాహిత్య, కవితా, నృత్య వాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణులు, కళాప్రపూర్ణులు, సర్వస్వతంత్రులు. శృంగారరస భరితులు, సరస్వతీ అంశ సంభవులు, గాన గంధర్వులు. హరికథారచనకు, ప్రచారానికి మార్గదర్శకులు. పంచముఖి, షణ్ముఖివంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానంచేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసులు. సహజ పాండిత్య మండితులై సంగీతము, సాహిత్యము, నాట్యము, పాత్రాభినయము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిష్యము, ఆయుర్వేదము ఆది విద్యలలోబీ సంస్కృతము, ఆంధ్రము, హిందీ, ఉర్దూ, పారసీకము, అరబ్బీ భాషలయందు అసమానమైన పాండిత్యమును సంపాదించారు. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మను పండితుల మెప్పు పొందారు. ఋగ్వేదాన్ని స్వర సహింతంగా అచ్చ తెనుగులోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్నీ, మంత్రమహిమని తెలుగువారికి తెలియచేసారు. ఆంగ్లభాషనుండి వివిధ కవుల రచనలు కొన్ని కొన్నిటిని విశ్లేషించి షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టములను హృద్యముగా తెలుగు లోకి అనువదించారు. ఆయన గాత్ర నిస్వనంలో మైకు, లౌడ్ స్పీకర్లు సహజంగానే అమరి ఉన్నాయంటారు. కంఠం ఎత్తిపాడితే అయిదువేల శ్రోతలకైనప్పటికీ అవలీలగా అందే గాత్ర సౌలభ్యం ఉండేదట.

శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 1864 ఆగష్టు 31న ఆంధ్రప్రదేశ్ లోని నాటి పార్వతీపుర సమీప అజ్జాడ అనే గ్రామంలో (ప్రస్తుతం విజయనగరం జిల్లా) వేంకటచయన, లక్ష్మీనరసమాంబలకు జన్మించారు. ఆయన అసలు పేరు సూర్యనారాయణ. హరికథకుడిగా ప్రసిద్ధి చెందాక ఆయన నారాయణ దాసుగా మార్చుకున్నారు. ఏకసంథాగ్రహిగా, చిరు ప్రాయంలోనే పద్యాలు, శ్లోకాలు విని కంఠస్థం చేసేవారు. కేవలం ఐదేళ్ళ వయసులో నే భాగవతంలోని పద్యాలు ఎన్నో చెప్పేవారట. హరికథ అంటే ఏమిటో తెలియని కాలంలో తెలుగు రాష్ట్రములలో దాన్ని రుచి చూపడమేకాక పలువురికి ఉపదేశించిన మహోపాధ్యాయులు. కవిత్వం చెప్పే నైపుణ్యంకూడా ఉండేది. పోతన భాగవతము వలన ప్రభావితులై, ఎన్నో హరికథలను రచించారు. కథాకాలక్షేపము విలక్షణమైనది. స్వవిరచిత కథతో, కవిత్వము, పాటలతో పామరులను సైతం చమత్కారమగు మాటలతోను మెప్పించేవారట. మైసూరు మహారాజు దర్బారులో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పుపొంది సన్మానాలు అందుకొన్నారు. మహారాజు గాత్రాన్ని ఫోనోగ్రాముద్వారా రికార్డు చేయించుకొని తరచూ వినేవాడట. విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవిలో 17 ఏళ్లు పని చేశారు. జానకీశపథము, రుక్మిణీ కళ్యాణము, గజేంద్ర మోక్షము, ప్రహ్లాదచరిత్ర, ధ్రువోపాఖ్యానము, మార్కండేయోపాఖ్యానము, భీష్మ చరిత్రము, సావిత్రీ చరిత్రము, యదార్థ రామాయణము మున్నగు హరికథలు, హరికథలు రచించారు. పెక్కు శతకములను (శ్రీరామచంద్రశతకము, కాశీ శతకము), కావ్యములను (ఉమర్ ఖయాం, బాటసారి), జగజ్జ్యోతి అనే వేదాంత గ్రంథమును, తారకమను శృంగార ప్రబంధమును, 'నవరసతరంగిణి' అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించినారు. భారత కోకిల' సరోజినీదేవి నాయుడు, 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాకూర్, సుప్రసిద్ధ గాయనీమణి జానకిబాయి, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న ప్రతిభాశాలి. ఆయన రచించిన 'జానకీ శపథం' (ఉత్తర రామచరిత్ర) హరికథ ఒక సంగీత కళాఖండం. అందులో ఆయన పూర్వాంగ, ఉత్తరాంగములకు చెందిన 35 రాగాలను తీసి, వాటిలో కీర్తనలు వ్రాసారు. ఆ కీర్తనలు గానం చెయ్యడం సామాన్య సంగీత కళాకారులకు కష్ట సాధ్యం. కలకత్తానుండి కన్యాకుమారి వరకు దాసు దేశ పర్యటనలు చేసేవారు. చిన్న గ్రామాలు, పట్టణములు, సంస్థలు విద్వత్సభలలో, దేవాలయాలలో, రాజ దర్బారులలో, అంతఃపురాలలో దాసుగారు చేసిన హరికథా కార్యక్రమాలు వేలకువేలు ఉన్నాయి. సామాన్యులు మొదలుకొని ప్రతిభావంతులు, అష్టావధాన శతావధానులు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, కాశీ కృష్ణమాచార్యులు, జంధ్యాల పాపయ్యశాస్త్రి, సర్వేపెల్లి రాధాకృష్ణ (రాష్ట్రపతి)... ఒక్క రేమిటి అన్ని వర్గాల వారు వేలాద దాసుగారి హరికథా గానానికి, కవితాశక్తికి, సంగీత - లయల పాండిత్యానికి, ముగ్ధులై ఆనందిచేవారట. సుమారు ఆరున్నర దశాబ్దాల సంగీత, సాహిత్య, హరికథా కళా ప్రస్థానంలో ఆయన అందుకోని సన్మానం లేదేమో. రాజ సన్మానాలూ, పౌర సన్మానాలూ, బిరుదు ప్రదానాలూ, గజారోహణలు, సువర్ణ ఘంటాకంకణ ధారణలూ, గండపెండేర ధారణలూ ఇలా ఎన్నెన్నో గౌరవాలు ఆయనకు లభించాయి. దైవ సంకల్పమో, యాదృచ్ఛికమో గాని, త్యాగరాజు మరణించిన తిథి పుష్య బహుళ పంచమినాడే, 1945 జనవరి 2న, నారాయణదాసు దేహాన్ని వదలి వెళ్లడం విశేషం.

# చెరగని గీతలు... బాపు బొమ్మలు



ముగ్ధ మనోహర రూపాల సౌందర్యాన్ని నయనానంద కరంగా చూపే కుంచె పేరే బాపు. బాపు గీసే బొమ్మలు మాట్లాడతాయి, సిగ్గు పడతాయి, నవ్విస్తాయి, వెక్కిరిస్తాయి, సకల చేష్టలూ ప్రదర్శిస్తాయి. బాపు రేఖాచిత్రాలు ఎలా గీసినా అవన్నీ కార్టూన్లు అయి సమ్మోహన పరుస్తాయి. అందమైన అమ్మాయికి మారుపేరు 'బాపు బొమ్మ'. బాపు రమణతో కలిసి సృష్టించిన బుడుగు, సీగాన పెసూనాంబ, రెండుజెళ్ళ సీత, అప్పుల అప్పారావు, గిరీశం, లావుపాటి పెళ్ళాం-బొచ్చుకుక్క లాంటి బుజ్జి మొగుడూ... వీరంతా గుర్తుకు వస్తే నవ్వు కాకుండా ఉండడం అసాధ్యం. బాపు వర్ధంతి ఆగస్టు 31న ఆ సందర్భంగా బాపు జ్ఞాపకాలు కొన్ని. బాపు (డిసెంబరు 15, 1933 - ఆగష్టు 31, 2014) బాపు గీత, బాపు వ్రాతలను తెలుగువారి సంస్కృతిలో భాగం చేసుకున్న బహుముఖ ప్రజాశాలి బాపు. అయన చిత్రం ప్రచురించని తెలుగు పత్రికలు బహు అరుదు. బాపు అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. బాపు డిసెంబరు 15, 1933 వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండలం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు. 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లాయర్ పట్టా పుచ్చుకున్నాడు. అదే సంవత్సరం ఆంధ్ర పత్రిక దినపత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు. బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుండి బాపు చిత్రాలనూ, వ్యంగ్య చిత్రాలనూ, పుస్తకాల, పత్రికల ముఖ చిత్రాలనూ, కథలకు బొమ్మలనూ, విషయానుగుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశాడు. కొత్త రచయితలూ, ప్రసిద్ధ రచయితలూ, పురాణాలూ, జీవితమూ, సంస్కృతీ, రాజకీయాలూ, భక్తీ, సినిమాలూ - అన్ని రంగాలలో ఆయన గీతలు వాసికెక్కాయి. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండి తెరపై సృష్టించారు. అందులో 'ముత్యాల ముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచిపోలేరు. బాపు దర్శకత్వంలో వచ్చిన తెలుగు, హిందీ సినిమాలు అవార్డులు, రివార్డులు పొందటముతో పాటు అచ్చ తెలుగు సినిమాకి ఉదాహరణలుగా చరిత్రలో నిలిచిపోయ. బాపు-రమణలవి అవిభాజ్య శరీరాలు. ఒకరిది లేఖా చిత్రమైతే, మరొకరిది రేఖా చిత్రం. రెండూ కలిస్తే మనోహర చిత్రం... అదే చలనచిత్రం. అందుకే బాపు, రమణ లను వేరు చేసి చూడలేం. 1942లో అప్పటి మద్రాసులోని పీఎస్ హైస్కూల్లో ఐదు, ఆరు తరగతులు కలిసి చదువు కున్నప్పటి నుంచి బాపు, రమణల మధ్య స్నేహం పరిమళించింది. అది చివరి వరకూ కొనసాగింది. పాఠశాల రోజుల్లోనే 'బాల' అనే చిన్నపిల్లల మ్యాగజైన్‌కు 'అమ్మమాట వినకపోతే' అనే కథను రమణ రాస్తే, దానికి బాపు బొమ్మలు వేశారు. అలా వారి ప్రయాణం మొదలైంది. . రమణ రాత, బాపు గీతలో వెలువడ్డ 'కోతికొమ్మచ్చి' 'బుడుగు'లు తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడిపోని అక్షర సుమాలు. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండితెరపై సృష్టించారు. అందులో 'ముత్యాలముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచి పోలేరు. 1967లో సాక్షి (సినిమా) చిత్రదర్శకునిగా సినిమా రంగంలో అడుగు పెట్టిన బాపు మొదటి చిత్రంతోనే ప్రసంసలు అందుకొని, మొత్తం 41 చిత్రాలకు దర్శకత్వం వహించాడు. బాపుకు స్వదేశీ, విదేశీ పురస్కారాలు ఎన్నో లభించాయి. సీతాకల్యాణం సినిమా లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్, షికాగో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాల ముగ్గు చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా (1975 వ సంవత్సరం) భారత ప్రభుత్వ బహుమతి, 1986 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఎ.పి కళా వేదిక ద్వారా రఘుపతి వెంకయ్య స్మారక బహుమతి మదర్ థెరిస్సా బహూకరించగా తన స్నేహితుడు ముళ్ళపూడి వెంకట రమణతో కలిసి స్వీకరించారు. చెన్నై (తమిళనాడు) శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్ వారి రాజ్యలక్ష్మి బహుమతి 1982లో, 1991లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ కళాప్రపూర్ణ, 1992లో అమెరికా తెలుగు అసోసియేషన్ వారిచే శిరోమణి బహుమతి అమెరికాలో స్వీకరణ,1993లో మిస్టర్ పెళ్ళాం సినిమాకు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా భారత ప్రభుత్వ బహుమతి, 1995లో తెలుగు అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా (%టూచీూ%) వారిచే తెలుగు చిత్ర కళా, సాహిత్య, సాంస్కృతిక, సినిమా రంగాలకు తన ఏభై సంవత్సరాల (గోల్డెన్ జూబ్లీ సెలేబ్రషన్) సేవకు గాను ఘన సన్మానం, బాపు మీద ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు వంశీ తీసిన డాక్యుమెంటరీ చిత్రానికి 1996 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు, 2001 జూన్ 9 వ సంవత్సరంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్ వారిచే జీవిత సాఫల్య బహుమతి, 2002లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట బహుమతి, అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతి వారిచే ప్రెసిడెంట్ అఫ్ ఇండియా అవార్డు, బాలరాజు కథ (1970), అందాల రాముడు (1973), ముత్యాల ముగ్గు (1975), పెళ్లి పుస్తకం (1991), మిస్టర్ పెళ్ళాం (1993), శ్రీరామరాజ్యం (2011) సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నంది పురస్కారాలు, 2013 కు ప్రకటించిన పద్మ పురస్కారాలలో కళల విభాగంలో తమిళనాడు రాష్ట్ర విభాగంలో పద్మశ్రీ బహుమతి లభించాయి. 2014 ఆగస్టు 31న చెన్నైలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాపు తిరిగి రాని లోకాలకు వెళ్లి పోయారు. కొంటెబొమ్మల బాపు/ కొన్ని తరముల సేపు/ గుండె ఊయలలూపు/ ఓ కూనలమ్మా! ఇలా ఆరుద్ర బాపుకు ఎప్పుడో చేసిన పద్యాభిషేకం బాపు అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది

# వేద పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్త





**3,00,000 మూడు లక్షలతో పాఠశాల అభివృద్ధికి భరోసా**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామం లోని శ్రీ లక్ష్మీ చెన్న కేశవస్వామి వారి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మన ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో బాగంగా వేద విద్య పాఠశాలలు చాలా అవసరమని,వాటి పునర్నిర్మాణాలు మన బాధ్యత,అన్నారు చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా 3,00,000 మూడు లక్షలతో గ్రానైట్ వర్క్ పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ఫౌండర్ వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ.నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గొప్ప దేవాలయాల పునర్నిర్మాణాలకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తూ, ధర్మ రక్షణకు కృషిచేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వేద పాఠశాలను సందర్శించి అభివృద్ధికి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,వారు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.అలాగే గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ వెంకటేశ్వర శర్మ తో పాటు,గ్రామస్తులు పోచయ్య, కృష్ణయ్య, నరసింహ, మల్లయ్య, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య కృష్ణయ్య అశోక్ శ్రీను సిద్దు, వీరయ్య మల్లయ్య శ్రీనివాస్ బాలయ్య,చంద్రయ్య, నవీన్, శివ, రాజేష్ లక్ష్మయ్య,దశరథం తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి స్కూల్ లో ఘనంగా వినాయక నిమజ్జనం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నంచర్ల గేట్ పల్లవి స్కూల్లో గత మూడు రోజులుగా పూజలందుకున్న గణనాథుడు నిష్టతో భక్తి శ్రద్ధలతో పూజలు అందించిన విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పల్లవి స్కూల్ ప్రాంగణంలో ప్రతిష్ఠాపించిన గణేశుని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో అలరించి ఊరేగింపుగా గణేష్ ని వ్వ ఒకసారి సింగారం ఉండాలి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి లత, వెంకటేష్, సురేష్ కుమార్ అశ్విని,, జాహీదా బేగం, జారిన బేగం. కవిత, దివ్య, కావేరి. విజయకుమార్. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి సన్మానం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**ధర్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్న శ్రీ గౌటిక కొండారెడ్డి పదోన్నతి పై స్కూల్ అసిస్టెంట్ గా జడ్.పి.హెచ్. ఎస్ బాయ్స్ దేవరకద్రలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా శనివారం నాడు మహ్మదాబాద్ మండలం నుండి రిలీవ్ కావడం, అందులో భాగంగా శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజు నాయక్ జడ్పీహెచ్ఎస్ మహ్మదాబాద్ జిహెచ్ఎం ఎండి సమి మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్ శేష్యాభ్ధీ పాఠశాల కమిటీ సభ్యులు అనంతయ్య, బాల్ రాజు మాజీ కో ఆప్షన్ రహీం బీసీ సంఘం మండల మరియు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వేణు గౌడ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగాయపల్లిలో గణపతి మహా హోమం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:** గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామంలో బజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం గణపతి హోమం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ పద్మమ్మ చెన్నయ్య, పిట్ల భారతమ్మ లక్ష్మయ్య, దోమ వర్షిత వెంకటయ్య, శిరీష పాండు జంటలు పాల్గొన్నారు. హోమం అనంతరం బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ రిపోర్టర్ గంగదారి మల్లేష్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగింది. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నా విషయం తెలుసుకున్న మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ శనివారం మల్లేష్ ను ఆయన నివాసంలో పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బాణావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య యాదవ్, మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన కటిక శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయం తాండ్ర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.వారి తో పాటు తాండ్ర గ్రామంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ వంతుగా జమ చేసి మృతుడి కుటుంబానికి 8000 రూపాయలు అందించడంతో పాటుగా మృతుడు పిల్లల చదువులకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,మాజీ ఉప సర్పంచ్ మైబు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ నిరంజన్, మల్లేష్ యాదవ్, పరుశరాములు, రమేష్, యాకుబ్,నారయ్య, ఈదమయ్య,రామస్వామి,ఎల్లమ్మ, జంగయ్య, ఖాజా,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## గణపతిని దర్శించుకున్న గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు

**అగ్ని ధార న్యూస్ (రామగుండం):** గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతిని గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు. దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఏరియా హాస్పిటల్ ఏఐటీయుసి నాయకులు దాసరి అనిల్, విజయలక్ష్మి, సంతోష్, నాయకులు మానాల శ్రీనివాస్, గుర్రం ప్రభుదాస్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, బిట్టి



వెంకటేశ్వర్లు, బొల్లి శ్రీనివాస్, ఎం.రంజిత్, ఎం.సత్యనారాయణ, బుడిమె సమ్మయ్య, ఏఐటీయుసి ఆర్జీ వన్ సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారులకు, ఉద్యోగికి ఘన సన్మానం

**అగ్నిధార న్యూస్ రామగిరి :**రామగిరి మండలం లోని జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉద్యోగ విరమణ పొందనున్న పర్చే ఎస్ విభాగం డిజిఎం పి.డి. సుధాకర్, ఆర్.జి-3 జిఎం విభాగం జూనియర్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్ మిర్యాల రాజి రెడ్డి, అసిస్టెంట్ సూపరిం




డెంట్ డి.శ్రీనివాసవర్మ లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, తోపాటు అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

**ఈ సందర్భంగా జి.ఎంలు మాట్లాడుతూ...**

సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసిన వీరు సంస్థ పట్ల విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ బాను ప్రసాద్ రావు, విభాగధిపతులు బి.వి.సత్య నారాయణ, బి.సుదర్శనం, కె.చంద్రశేఖర్, సి.జె.సురేఖ, నాగేశ్వరరావు, ఆర్.రాజేశ్వరి, మేఘన, తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్న కేశవ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ చెన్న కేశవస్వామి స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుని మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెన్న కేశవస్వామి స్వామి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించి ప్రజలకు అన్నదానం చేపట్టడం జరిగింది అని వినాయక మండప నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కమిషన్ సభ్యునికి సన్మానం



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** మిడ్జిల్ మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన విద్యాశాఖ కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేష్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకులు పులిజాల సందీప్ కుమార్ అనంతరం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించడం జరిగిందని సందీప్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మానం



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండల పరిషత్ ఎంపిడిఓ విజయ్ భాస్కర్ శనివారం పదవీవిరమణ సందర్భంగా కార్యాలయం అయన చాంబర్లో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, కాంగ్రెస్ కాయతీ విజయ్ కుమార్ రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు కృష్ణ గౌడ్,సురేందర్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు బాలరాజు పరశరమలు నిగోజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామానికి చెందిన తోట సుచిత్ర అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 60 వేల రూపాయల చెక్కును బాధితురాలు తోట సుచిత్ర కుటుంబ సభ్యులకు అందజేశారు.మాజీ సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ వివిధ రకాల వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో చందు రెడ్డి ,మల్లేష్ ,వంశీ ,ప్రవీణ్ ఉన్నారు.

## గుండెపోటుతో వైద్యుడు మృతి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్ రాములు నాయక్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. రెండు రోజులుగా జ్వరం రావడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండ గా గుండెపోటు రావడం తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన రాములు



నాయక్ 18 నెలల నుండి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. తోటి వైద్యుని ఆకస్మిక మృతి పట్ల ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ శివరాం, వైద్య సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకి శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

# వాషింగ్, స్విపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

## కార్మికులపై మోపుతున్న అధిక పని భారాన్ని అరికట్టాలి

## సూపర్వైజర్ వేధింపులు మానుకోవాలి

## ఏడాదిన్నరగా నిలిచిపోయిన ఇన్సెంటివ్ చెల్లించాలి

## టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని ఆర్టీసీ బస్సు డిపోలో చేస్తున్న వాషింగ్, స్విపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలనిటి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ డిమాండ్ చేశారు శనివారం గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాషింగ్ స్విపింగ్ కాంట్రాక్ట్ కార్మికులు డిపో ముందు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గోదావరిఖని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఇప్పటికీ కనీస వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. ఇచ్చినట్టే ఇచ్చి బ్యాంకుల్లో వేసి తిరిగి లాక్కుంటున్న పరిస్థితి గోదావరిఖని డిపోలో కొనసాగుతున్నదని. అనేకసార్లు అధికారులకు విన్నవించుకుంటున్నప్పటికీ వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదు. పైగా రోజురోజుకు వేధింపులు తీవ్రతరం అవుతున్నాయని ఆరోపించారు. డిపోలో చిన్న స్థాయి అధికారి నుంచి పై స్థాయి అధికారుల వరకు కార్మికులపై ఒత్తిడి పెంచుతున్న పరిస్థితి ఉన్నది. బస్సులకు తగ్గట్టుగా మనుషుల సంఖ్య లేకపోవడంతో వీరిపై అధిక పని భారము కూడా పడుతున్నది. పిఎఫ్ కూడా సక్రమంగా కట్టిన దాఖలాలు కూడా లేవు. నెల పని చేస్తే 1500 రూపాయల ఇన్సెంటివ్ ఇవ్వాల్సి ఉండగా ఏడాదిన్నరగా ఇన్సెంటివ్ చెల్లించకుండా వీరిని ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నారు. రెండు రోజులుగా విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నప్పటికీ అధికారులు కనీసం స్పందించడం లేదు. సూపర్వైజర్ గా పని చేస్తున్న రమేష్ వేధింపులు అధికమయ్యాయి. చీటికిమాటికి కార్మికులను విధులకు తీసుకోకుండా వారిని ఆర్థికంగా దెబ్బతిస్తున్నారు. అనేకసార్లు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నప్పటికీ స్పందన లేనందున చివరికి కార్మికులంతా విధిలేని పరిస్థితుల్లో తమ విధులను బహిష్కరించి నిరసన తెలుపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వీరికి కనీస వేతనాలు చెల్లించాలని, బస్సులకు తగ్గట్టుగా మనుష్యుల సంఖ్య పెంచాలని, క్లీనింగ్ మిషన్లను బాగు చేయించాలని కోరారు, ఏడాదిన్నరగా నిలిచిపోయిన ఇన్సెంటివ్ చెల్లించాలని సూపర్వైజర్ వేధింపుల నుంచి కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మీ సంధ్యా కాంతమ్మ రాజేశ్వరి ప్రేమలత పద్మ జే రమేష్ ఈ రమేష్ మధుకర్ శివకుమార్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు



**అగ్ని ధార న్యూస్ పెద్దమందడి, వనపర్తి జిల్లా:** పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలోని 1వ అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడంతో పాటు బాలింతలకు పోషకాహారాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా లభించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారి అజీరా బేగం సూచించారు. రకరకాల ఆహార పదార్థాలతో గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఆకుకూరలు, గుడ్లు, పాలు, బాలామృతం వంటి పదార్థాలను నిరంతరం తీసుకుంటే గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె చెప్పారు. అలాగే సురక్షిత ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కుసులవేణి, జ్యోతి, మంగంపల్లి నారాయణమ్మ, వెంకటేశ్వరమ్మతో పాటు వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన వ్యక్తికి సన్మానం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖనిటౌన్** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఎస్అండ్డీ విభాగంలో పదవీ విరమణ పొందిన కార్మికులకు బీసీ అసోసియేషన్ ఘనంగా వీడ్కోలు సత్కారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీసీ అసోసియేషన్ ఆర్జీ 2 బ్రాంచ్ అధ్యక్షుడు, డీజీఎమ్ఐడి మురళీకృష్ణ, జనరల్ సెక్రటరీ నవీన్ ఆధ్వర్యంలో ఎస్అండ్డీ బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు గాలి రవీందర్, జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీధర్, రామగుండం నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు పొలవేణి నరేష్తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొని రిటైర్ అయిన కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ బంధువులతో పాటు అన్ని ట్రేడ్ యూనియన్ల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కై

సెప్టెంబర్ 12 న చలో ప్రజాభవన్

**- వేతనాలు పెంచాలి గత ఒప్పందాలు అమలు చేయాలి**

**- లాభాల బోనస్ 20.000 /- చెల్లించాలి**

**- ఇఎస్ఐ అమలు క్యాటగిరైజేషన్ సెలవులతో సహా అన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**



**అగ్నిదార న్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు 30** సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల కొరకు సెప్టెంబర్ 12 వ తేదీ చలో ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ రోజున కార్పొరేట్ ఏరియా మెయిన్ వర్క్ షాప్ లో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లో జేఏసీ సభ్యుల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. వచ్చేనెల 12 వ తారీఖున ప్రజాభవాన్ని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన కార్మికుల సమస్యలను విజయవంతంగా మనం సాధించుకుందాం అనే తరుణంలో కలిసి వచ్చిన సంఘాలతోటి ఏర్పాటు చేసిన జేఏసీ ఆధ్వర్యంలో రేపటి నుంచి అన్ని ఏరియాలలో అన్ని అడ్డాల్లో ఈ యొక్క ప్రజాభవన్ ని ముట్టడి కార్యక్రమం విజయవంతం కొరకు గేట్ మీటింగ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జేఏసీ నాయకులు యాకూబ్ షావలి మల్లెల రామనాథం రమేష్ భాష బోయిన రవికుమార్ తోకల రామచందర్ సురేందర్ మిగతా కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొనడం జరిగింది

## అధిక వర్షాలు నేపథ్యంలో ఉద్యాన పంటలకు జాగ్రత్తలు తీసుకోవాలి మౌనిక రెడ్డి

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** అధిక వర్షాలలో ఉద్యాన పంటల జాగ్రత్తలు నీటి పారుదల, కాలువల నిర్వహణ తోటలలో నీరు నిలువ ఉండకుండా కాలువలు సరి చూడాలి ముఖ్యంగా పపాయ అరటి వంటి నీరు ఎక్కువ కాలం తట్టుకోలేని పంటలకు డ్రైనేజీ తప్పనిసరి వరద నీరు తోటల్లో నిలిచేటట్టు అయితే బయటకు పంపుటకు కాలువలు కల్పించాలి. వర్షాకాలం శిలీంద్ర వ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి . వర్షం తర్వాత తడి వాతావరణం వలన వేరు కుళ్ళు, ఆకు మచ్చలు, తెగుళ్ళ వచ్చే అవకాశం ఎక్కువ. దీని నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా మెటల్ ఆక్సిల్ రెండు గ్రాములు లీటర్ నీళ్లకు చొప్పున స్ప్రే చేయాలి. వర్షాకాలంలో తేమ ఎక్కువ ఉండడం వలన తామర పురుగులు, తెల్ల దోమ ఎక్కువగా కనిపించవచ్చు ఆకుల అడుగు భాగాన్ని పరిశీలించి అవసరమైతే ఇమ్మెడా క్లోప్రేడ్ ఒక మిల్లీలీటర్ లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఎరువుల నిర్వహణ నిమిత్తం అధిక వర్షాల వల్ల నేలలోని పోషకాలు తొలగిపోయే అవకాశం ఉంది. దీని నివారణ కోసం మైక్రో న్యూట్రియంట్ స్ప్రే చేయాలి. టమాటా వంకాయ మిర్చి వంటి పంటలకు ఊతము ఏర్పాటు చేసుకోవాలి. అధిక వర్షాలలో ఉద్యాన రైతులు ఈ జాగ్రత్తలను పాటించాలని ఉద్యాన అధికారి కే మౌనిక రెడ్డి రైతులకు సూచించారు.



**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గము .వినాయక చవితి సందర్భంగా భక్తులు వినాయక విగ్రహాలను మండపాలలో ప్రతిష్టించి తొమ్మిది రోజులపాటు కొలిచి చెరువులలో నిమజ్జనం చేసే విషయం మనందరికి తెలిసిన విషయమే. ఈ సంవత్సరం కూడా సంగారెడ్డి జిల్లాలో ప్రతి గ్రామల్లో, పట్టణాలలో దాదాపుగా ప్రతి విధులలో వినాయక మండపాలను భక్తులు ఏర్పరిచారు, కానీ ఎత్తైన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠాణించడం వల్ల విద్యుత్ తీగలు సాగి ,తక్కువ ఎత్తులో ఉండటం వల్ల మరియు ఇంటర్నెట్ మరియు ఇతర కేబుల్ వైర్లు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల విగ్రహాలు తీయగాలకు తగిలి కరెంట్ షాక్ తో భక్తులు మరణించే సంఘటనలు చాలా జరుగుతున్నాయి, గత వారం కృష్ణాష్టమి సందర్భంగా విద్యుత్ ఘాతం వల్ల సికింద్రాబాద్లో ఐదుగురు చనిపోగా, నిన్న కరీంనగర్లో వినాయక విగ్రహానికి విద్యుత్ వైర్లు తగడం వల్ల తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. కావున జిల్లా వ్యాప్తంగా వివిధ రోజు లలో జరిగే వినాయక నిమజ్జనము సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది మరియు వినాయక మండప నిర్వహకులకు సమన్వయం పరుచుకొని విద్యుత్ వైర్లు సరైన ఎత్తులో ఉండేటట్లు పాత తీగలను సరి చేసేటట్టు కేబుల్ వైర్లను తొలగించేట్లు నిమజ్జన యాత్ర వెళ్లే దారుల ముందుగానే పరిశీలించి పోలీసు అధికారులు నిమజ్జనం సందర్భంగా ఇలాంటి విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడానికి పునుకోవలని జహీరాబాద్ డి యస్ పి కి శివశంకర్ పాటిల్ వినతిపత్రం న్నీ అందించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, శ్రీనివాస్,మణిదర్ లు పాల్గొన్నారు.



## రామగుండం పోలీస్ కమిషనరేట్ లో అన్నదాన కార్యక్రమం

చిన్నపిల్లలకు స్వయంగా అన్నం వడ్డించిన సీపీ



**అగ్ని ధార న్యూస్ ,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం కు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొని సీపీ స్వయంగా మంథని డివిజన్ హ్యాండ్ క్యాఫ్డ్ వెల్ఫేర్ సొసైటీ), బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని, లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి అధికారులు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ , జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, ఏఓ శ్రీనివాస్, వివిధ విభాగల ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్,మల్లేశం, ఆర్ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, సీపీఓ, వివిధ పాల్గొన్నారు.

## ఓటర్ కార్డులో మార్పులు చేర్పుల అభ్యంతరాల స్వీకరణ




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ లిస్ట్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయని ఆ ఓటర్ లిస్టులో ఓటర్ పేరు,చిరునామా,వార్డ్ మారడం ఇంకా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శులను కలిసి సరైన వివరాలు ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ఎంపీడీఓ మసూద్ షరీఫ్ తెలిపారు,ఈ సందర్భంగా శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,పంచాయతీ కార్యదర్శులు తదితరులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు లిస్టులో మార్పులు చేర్పులు ఉంటే చేయించుకునేల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన

వ్యవసాయ కమిషనర్ కార్యాలయ ముట్టడిలో – సింగిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన యూరియా కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు వ్యవసాయ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ఆందోళనలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్లపాటు కెసిఆర్ ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించిందని అన్నారు. వ్యవసాయ సీజన్ రాకముందే కేంద్రాన్ని అప్రమత్తం చేసి యూరియా దిగుమతి చేసుకున్నారని, ఇతర రాష్ట్రాల వద్ద నుంచి కూడా తెప్పించి రైతులకు అందజేశారని తెలిపారు. ప్రస్తుతం వరదల సమయంలో కూడా రైతులు యూరియా కోసం క్యూల్లో నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తలమునకలై, యూరియా సమస్యపై ఒక్కరోజు కూడా సమీక్ష చేయలేదని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ముట్టడికి దిగితే అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కమిషనర్కి వినతి పత్రం సమర్పించారు.

ఆదివారం 31 ఆగస్టు 2025

http://www.agnidharanews.com
అగ్నిధార

# కాళేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు

## ఎల్లంపల్లి సీఎం పర్యటనపై బీఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి విమర్శలు



**గోదావరిఖని :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దుర్దేశమైన కుట్ర దాగి ఉందని రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు. వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం" అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా తయారిందని ఆవేదన వ్యక్తం చేశారుమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని..కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి మూడు పంటలు పండించే స్థితి ఏర్పడిందని.. రైతుల అకౌంట్లలో సమయానికి డబ్బులు జమ అయ్యేవని అన్నారు. కానీ ఇప్పుడు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల దారిలో నెట్టబడుతున్నారనీ అన్నారు. "కాళేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని. కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోము" అని హెచ్చరించారు. కాళేశ్వరం వ్యయం 85 వేల కోట్లు మాత్రమే. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానంనకు నిదర్శనం అని అన్నారు. వరదలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్ష చేయకుండా కేసీఆర్‌ను తిట్టడమే ఆయన పని అయింది" అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు హెలికాప్టర్ పిచ్చి పట్టిందని.. తుమ్మినా దగ్గిన హెలికాప్టర్లలో తిరుగుతూ.. ప్రారంభోత్స వాలకు తిరగడమే పనిగా పెట్టుకున్నారు. వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతుల సమస్యలు, ప్రజల కష్టాలు వారికి కనబడవు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై అవాకులు చేవా కులు మానుకోవాలని.. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు?తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకొని, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తధ్యమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత..ఆందోళన

# అసెంబ్లీ ముట్టడి.. అరెస్ట్.. ఉద్రిక్తత



**హైదరాబాద్ :** లంగాణలో యూరియా రాజకీయం మరింత రాజుకుంది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమైన రోజునే అధికార ప్రతిపక్షాల మధ్య వాతావరణం హీటెక్కింది. తొలిరోజు అసెంబ్లీ సమావేశం ముగిసిన తర్వాత నేతలంతా వ్యవసాయ కమిషనర్ వద్దకు వెళ్లారు. అక్కడ కమిషనర్‌తో మాట్లాడారు. యూరియా కొరతతీర్చాలని వినతి పత్రం ఇచ్చారు. ఎప్పటి లోపు యూరియా కొరత తీరుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. అప్పటి వరకు కమిషన్ కార్యాలయంలోనే ఉంటామి స్పష్టం చేశారు. కమిషనర్‌కు కాసేపు సమయం ఇచ్చారు. అయినా వారి నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో కార్యాలయం ఎదుటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలంతా బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. గణపతి బప్పా మోరియా... రైతులకు కావాలి యూరియా అంటూ నినదించారు. పోలీసులు రంగప్రవేశం చేసి హరీష్‌రావు, కేటీఆర్ సహా ఇతర నేతలతో చర్చించారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. పోలీసుల మాటలను గులాబీ నేతలు లెక్క చేయలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదుల చేయడం ఆపలేదు. దీంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు యత్నించారు. వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నేతలను బలవంతంగా తరలించేందుకు పోలీసుల చేసిన ప్రయత్నం ఉద్రిక్తతకు దారి తీసింది. అయినా సరే అతికష్టమ్మీద వారిని వాహనాల్లోకి ఎక్కించి తరలించారు. వ్యవసాయ కమిషన్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ నేతలను తరలిస్తున్న టైంలో సచివాలయం వద్దకు వచ్చేసరికి వారి వాహనం ఆగిపోయింది. వెంటనే హరీష్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు వాహనాలు దిగిపోయారు. పక్కనే ఉన్న సచివాలయ ముట్టడికి వెళ్లారు. ప్రధాన కార్యదర్శిని కలిసేందుకు యత్నించారు. సచివాలయం భద్రతా సిబ్బంది వారిని లోపలికి పంపించేందుకు నిరాకరించారు. మళ్లీ అక్కడకు వచ్చిన పోలీసులు వారిని తరలించేందుకు యత్నించారు. అక్కడ కూడా కాసేపు ఉద్రిక్తత నెలకొంది. మొత్తానికి అక్కడ కూడా అతి కష్టమ్మీద నేతలను మరోసారి అదుపులోకి తీసుకొని తెలంగాణ భవన్‌కు తరలించారు. ఇలా హైడ్రామా మధ్య బీఆర్ఎస్ నేతల యూరియా ధర్నా సాగింది. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, కేటీర్. ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోనే ఇలాంటి సమస్య వచ్చిందని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా, రైతుల సమస్యలు తప్ప అన్నింటిపై చర్చిస్తోందని ఆరోపిం చారు. అందుకే ఈ కాంగ్రెస్ పాలన వద్దురా అని ప్రజలు అంటున్నారని అభిప్రాయపడుతున్నారు.ఃఖీూ నేతల యూరియా ఆందోళన కార్యక్రమం కపట నాటకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమా? లేక కేంద్ర ప్రభుత్వమా కారణమేదో తెలియదా అని ప్రశ్నించారు. రైతుల ముసుగులో ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అని అనుమానం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం చేస్తున్నారని మండిపడ్డారు. జియో పొలిటిక్స్ వల్ల ,దేశీయ ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వం పై ఆరోపణలు ఎందుకు చేస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మర్చిపోతే ఎలా అని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై శాపనార్థాలు ఏంటని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణ కు యూరియా పంపిణీ చేస్తున్నారన్నారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని అభిప్రాయపడ్డారు.

## బాలాపూర్‌ని దర్శించుకున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్ :** బాలాపూర్ గణ నాధుడు నీ దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆయనకు ఘన స్వాగతం పలికిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు కోలన్ శంకర్ రెడ్డి , అందేలా శ్రీరాములు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జీ, రామచందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వీరితో పాటు బీజేపీ కార్యవర్గ సబ్యులు పాల్గొన్నారు బాలాపూర్ కమిటీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి గణ నాధుడు దర్శింప చేశారు శాలువ తో సన్మానించారు. ప్రహ్లాద్ జోషి మీడియా తో మాట్లాడుతూ సిద్ధ రామయ్య నే అన్నారు 1991లో బీజేపీ చీటింగ్ చేసి అధికారం లోకి వచ్చారు అని అనటం సమంజసం కాదు. కాంగ్రెస్ పార్టీ అప్పుడు రాలేదు , హిమాచల్ లో గెలిచాం, జార్ఖండ్ లో గెలిచాం. సనాతన ధర్మాన్ని కాపాడితే వస్తాము , కాంగ్రెస్ ప్రధాన మంత్రి తల్లి గారి గురించి చెప్పటం మేము ఖండిస్తున్నాం ఆమె తల్లి గురించి అణిచితి వ్యాఖ్యలు చేయటం సమాజసం కాదు రాహుల్ గాంధీ , సోనియా గాంధీ క్షమాపణ కోరాలి అని అన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించినందుకు వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై సస్పెన్షన్ వేటు



**మేడ్చల్ :** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ నెల 26న అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబరేటరీ, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు డాక్టర్ శ్వేత విధుల్లో లేకపోవడంపై కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెలవు లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు డీఎంహెచ్ఐ ఉమా గౌరీ అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ శ్వేతను సస్పెండ్ చేశారు.

## స్టంట్ రాజకీయాలు చేస్తోన్న కాంగ్రెస్

**రంగారెడ్డి :** కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎన్నికల స్టంట్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు బీఆరెస్స్ నాయకుడు వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. పంటల సాగే లక్ష్యంగా కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని...తెలంగాణ ఏర్పడ్డాక 3 రెట్లు అధికంగా వరి సాగు జరిగిందని మహేష్ రెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 12 లక్షల 30 వేల ఎకరాలకు సాగు నీరందించేలా కేసీఆర్ ప్రణాళికలు సద్ధం చేసి దాదాపు నాలుగు రిజార్వాయిర్ లు పూర్తి చేశారని పేర్కొన్నారు. లక్ష్మి దేవిపల్లి రిజార్వాయిర్ నిర్మించాల్సి ఉండగా ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగిందన్నారు. గతంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మించొద్దని కాంగ్రెస్ నాయకులు కేసులు వేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్ళైనా ఒక ప్రాజెక్టు కోసం తట్టెడు మట్టి ఎత్తలేరని ...ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయని ప్రాజెక్టుల రాగం తీస్తున్నారని ఎద్దేవా చేశారు. రద్దు చేసిన ఉద్దండపూర్ మళ్ళీ పునరుద్దరిస్తే లక్ష్మి దేవి పల్లి రిజర్వాయర్ కంటే ఎక్కువ లాభం జరుగుతుందన్నారు.

## ప్రైమరీ స్కూల్ పరిశీలించిన విజిలెన్స్ కమిటీ



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణంలోని 5వ వార్డు ఇందిరా కాలనీ ప్రైమరీ స్కూల్‌ను జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి రుచి చూశారు. నాణ్యమైన భోజనం అందుతోందని విద్యార్థులు తెలిపారు. టీచర్లు క్రమంగా బోధనతో పాటు స్టడీ అవర్స్ కూడా నిర్వహిస్తున్నారని వివరించా రు. అయితే, స్కూల్ పక్కన కొంతమంది మత్తు పదార్థాలు సేవిస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని విద్యార్థులు సభ్యులకు ఫిర్యాదు చేశారు. సమస్యపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిటీ హామీ ఇచ్చింది.

## ఆముదాలపల్లిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవ వేడుకలు




**అగ్ని ధార న్యూస్ :శంకరపట్నం/ఆగష్టు/30**శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండలనికి సంబంధించిన ప్రత్యేక అధికారి మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గుర్తింపు, మానవులంతా సమానం అని మండల స్పెషల్ ఆఫీసర్ హుక్య నాయక్ అన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలంటే కుల, మతభేదం లేకుండా ఉన్నత చదువు లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. భారత రాజ్యాంగం లో ఎస్సీ, ఎస్టీ, బహుజనులు మరియు పేద వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం విద్య, సమానత్వం కోసం చట్టాలు తీసుకొచ్చిన అంబేద్కర్, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు పొందాలని యువతకు సూచించారు. కుల మత విభేదం లేకుండా, సమాజంలో గుర్తింపు పొందాలని, ప్రతి ఒక్కరూ చదివే లక్ష్యంగా ముందుకు సాగాలని హుక్య నాయక్ పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వాలు అంబేద్కర్ చట్టాలను అమలు చేస్తూ ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రావణ్ కుమార్, సాంఘిక సంక్షేమ వసతి గృహం అధికారి తిరుపతిరెడ్డి, ఆర్ఐ రాములు, గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల మానస, కాచాపూర్ మాజీ సర్పంచ్ కొంద్ర రాజయ్య, దళిత సంఘ నాయకులు ఆరేపల్లి ఓదేలు, అంబేద్కర్ సీనియర్ నాయకుడు దేవుని కిష్టయ్య, నమిన్ల ఎల్లయ్య, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ పాడి రైతు భరోసా చెక్కుల పంపిణీ




**అగ్ని ధారా న్యూస్: శంకర పట్నం/ఆగష్టు/30** శంకర పట్నం మండలంలోని కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తి దారులైన మొలంగూర్ గ్రామానికి చెందిన మబ్బు పోచయ్య,మెట్పల్లి గ్రామానికి చెందిన తోట రవి,గద్దపాక గ్రామానికి చెందిన పలకల ప్రభాకర్ రెడ్డి,లింగాపూర్ గ్రామానికి చెందిన నీరటి రాజయ్యలు గత సంవత్సరం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు శనివారం రోజున కరీంనగర్ డైరీ పాడి రైతు భరోసా స్కీం క్రింద ఒక్కో కుటుంబానికి రూ.50 వేల రూపాయల చెక్కులను డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మరియు సంస్థ అధ్యక్షులు చిరుత కుమార్ స్వామి, జినుక నిరంజన్,బోర్డు డైరెక్టర్ అంతం రమాదేవి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్ అంజా రెడ్డి,సూపర్వైజర్ రెడ్డవేన వెంకటేష్ బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## గోపీనాథ్‌కు అసెంబ్లీ నివాళి

**హైదరాబాద్ :** దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తెలంగాణ శాసనసభ నివాళి అర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గోపీనాథ్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయంగా మా పార్టీలు వేరైనా, గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు. ఆయన చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయనో అసలైన మాస్ లీడర్" అని సీఎం కొనియాడారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపీనాథ్ రాజకీయ, సినీ ప్రస్థానాన్ని రేవంత్ రెడ్డి సభకు వివరించారు. విద్యార్థి దశ నుంచే చురుగ్గా ఉన్న ఆయన, 1983లో తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, హుడా డైరెక్టర్‌గా, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా పలు పదవులు చేపట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమాని అయిన మాగంటి, సినీ రంగంలో నిర్మాతగా కూడా రాణించారని పేర్కొన్నారు. 'పాతబస్తీ', 'రవన్న', 'భద్రాద్రి రాముడు', 'నా స్టైలే వేరు' వంటి నాలుగు చిత్రాలను ఆయన నిర్మించారని వెల్లడించారు. మరోవైపు శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు.

ఆదివారం 31 ఆగస్టు 2025
అగ్నిధార





## కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ క్రేజ్ మామూలుగా లేదుగా..!

# రక్తంతో నిండిపోయిన 'భాగీ 4' ట్రైలర్

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీలో 'భాగీ' నుంచి వస్తోన్న మూడో సినిమా 'భాగీ4'. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. ఇందులో టైగర్ ష్రాఫ్ హీరోగా నటిస్తున్నారు. హర్నాజ్ కౌర్ సంధూ, పంజాబీ బ్యూటీ సోనమ్ ప్రీత్ బజ్వా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సీక్వెల్స్ నుంచి మూడు చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు నాలుగో చిత్రం రానుంది. తెలుగులో భీమా చిత్రంతో దగ్గరైన దర్శకుడు ఎ. హర్ష ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్ 5న విడుదల కానున్న ఈ మూవీలో సంజయ్ దత్ కీలక పాత్రలో నటించారు. 'భాగీ' తొలి భాగంలో జంటగా నటించిన టైగర్, శ్రద్ధా 'భాగీ 3'లో మళ్లీ కలిసి నటించారు. 'భాగీ 2'లో హీరోయిన్‌గా నటించిన దిశా పటానీ కనిపించింది. అయితే, వీరిలో ఎవరూ భాగీ-4లో లేరు.



# హీరోగా లోకేశ్ కనగరాజ్ డెబ్యూ.. హీరోయిన్‌గా కూలీ భామ!

కూలీ సినిమాతో ప్రేక్షకుల్లో సూపర్ క్రేజ్ కొట్టేసింది కన్నడ భామ రచితా రామ్. ఈ చిత్రంలో రచితారామ్ నెగెటివ్ షేడ్స్ ఉన్నపాత్రలో ఇరగదీసి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. రచితారామ్ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని నటి అయినా.. ఈ భామకు టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చింది మాత్రం కూలీ సినిమానే అని చెప్పక తప్పదు. లోకేశ్ కనగరాజ్ కూలీకి ముందు.. తర్వాత అన్నట్టుగా రచితా రామ్ పాత్రను డిజైన్ చేశాడనంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడొక ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమాలో రచితా రామ్‌నే హీరోయిన్‌గా తీసుకుంటున్నారట. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో లోకేశ్ కనగరాజ్ హీరోగా వినోదాన్ని అందించబోతుండగా..ఈ మూవీలో లోకేశ్ కనగరాజ్ రచితారామ్‌తో రొమాన్స్ చేయనున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్ అవుతోంది. ధనుష్‌తో కెప్టెన్ మిల్లర్, కీర్తిసురేశ్‌తో సాని కాయిధమ్ సినిమాలను డైరెక్ట్ చేశాడు అరుణ్ మథేశ్వరన్. లోకేశ్ కనగరాజ్‌తో తీయబోయే తాజా ప్రాజెక్ట్ త్వరలోనే షురూ కానుందని సమాచారం. తన డెబ్యూ సినిమా పూర్తయిన వెంటనే లోకేశ్ కనగరాజ్ కమల్ హాసన్, రజినీకాంత్ మల్టీ స్టారర్‌పై ఫోకస్ పెట్టనున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో ఉన్న లోకేశ్ కనగరాజ్ మరి హీరోగా ఎలాంటి బ్రేక్ అందుకుంటాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# 'ఘాటీ' సెన్సార్ పూర్తి.. సినిమాకు హైలైట్ ఇదేనట



అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ఘాటీ.. భారీ అంచనాలతో సెప్టెంబర్ 5న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో అనుష్క నెవర్ బిఫోర్ అనేలా దుమ్మురేపింది అంటూ రెస్పాన్స్ వచ్చింది. పూర్తి వయొలెన్స్ చిత్రంగా క్రిష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా సినిమాను నిర్మించాయి. ఘాటీ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డ్ జారీ చేసింది. ఈ మూవీ 2గంటల 37నిమిషాల నిడివి ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఏడుకు పైగా భారీ యాక్షన్ సీన్స్ ఈ చిత్రంలో ఉన్నాయని సమాచారం. అందులో అనుష్క ఇరగదీసిందని చెప్పుకొస్తున్నారు. ఈ సినిమాకు ఇవే ప్రధాన బలం అంటూ సమాచారం. వాటిని థియేటర్స్‌లో చూసిన వారు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని టాక్ వస్తుంది. గంజాయి సరఫరా చేసే పాత్రలో అనుష్క రస్టిక్ పర్ఫార్మెన్స్‌తో ఇరగదీసిందని చెప్పవచ్చు. ట్రైలర్‌లో వినిపించిన ఒక డైలాగ్ 'సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటాదో చూద్దుగానీ' సోషల్‌మీడియాలో భారీగా వైరల్ అయింది. సినిమా కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉండనుందని టాక్ వినిపిస్తోంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com